కాదు" అంది మాన్యుల్లోనే చదువుతున్న కమల.

"ఆఁ!" నిర్ఘాంతపోవడం తప్ప ఏం చేయాలో తోచలేదు.

రోజులు క్షణాల్లా గడిచిపోతున్నాయి కానీ అంతు లేని అశాంతి మరీ మరీ వేధిస్తోంది అతన్ని చూడాలనీ, అతన్ని చేరాలనీ, అతని దగ్గర సేదతీర్చుకోవాలనీ అని పిస్తోంది. అతన్ని కలుసుకోవడం సర్వకల్ల. ఎట్టిపరిస్థితు ల్లోనూ కుదరదు. ఒకే ఒరలో రెండు కత్తులిమడవు ఇది నాదృఢమైన భావన ఈ రెంటి మధ్యా సంఘర్షణ.

ఆరోజు షాపింగు నుండి ఇంటికి వచ్చి చూస్తే - నారాజేంద్ర-నాపిల్లల్తో కలిసిపోయి ఆడుకుంటున్నారు ఎన్నోమాటలు మూటలు విప్పి అతనికి చెప్తున్నారు గుమ్మందగ్గరే నిలిచిపోయి. అలా చూస్తూ ఉండిపోయాను నాఆనందానికి అవధుల్లేదు క్యాం చావు అనే విచారా న్నుండి ఆయనిప్పుడిప్పుడే కోలుకుంటున్నట్టనిపించింది వెళ్ళి ఓదార్చాలనిపించింది, ఎన్నెన్నో మాట్లాడాలని పించింది ఎలామాట్లాడాలో, ఏంచెయ్యాలో తోచలేదు. గుమ్మం దగ్గరేనిల్చుండిపోయాను అతను లేచారు వెలు పలికి వచ్చారు పక్కకి తప్పుకుని చీకట్లోనే నిలిచి పోయాన్నేను. కాలచక్రం పరుగులు తీస్తూనేఉంది.

★

తల్లి :—ఎందుకు నాయనా ఏడుస్తున్నావు?

కొడుకు :—కాంగో ఎక్కడుందో మరిచి పోయానని మాస్టరు కొట్టారు.

తల్లి :—మతి భ్రష్టవెధవా! బాగా వెతు క్కో ఎక్కడ పారేశావో?

—ఎ. గోపాలరావ్, గుంటూరు.

★

---

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రము బాధ్యులుకాదు. —సంపాదకుడు.

---

# ఆశలు - ఆశయాలు

శ్రీమతి ఆర్. వసంత రామానుజం.

(గత సంచిక తరువాయి)

బుజంగరావు కుర్చీ నుండి లేచి, శేఖర్ దగ్గరవచ్చి "శేఖర్! కొద్దిరోజులుగా నాలో మానసికంగా ఎన్నో బాధలు వుంది. అందు వలన..." అని అంటూడంగా—

"సార్! మీబాధలు మన ఆఫీసులోని వారికి తెలీక పోయినా, నాకు మాత్రం తెలుసు మేము మాత్రం మీ బిడ్డలము కాదా? ఎందుకు మమ్మల్ని విడచివెళ్ళిపోతారు?" అని భుజంగరావును కౌగలించుకొని చిన్న పిల్లాడిలాగ ఏడ్చాడు శేఖర్.

భుజంగరావుకు ఏమిచెప్పాలో ఎలా ఓదార్చాలో తెలియకుండా పోయింది.

డిస్పాచ్ క్లర్కు రవి "సార్! మీవలన నేను మంచి దారిలోనికి వచ్చాను. మీ అభిమానాన్ని చూరగొని బాగుగా పనిచేస్తున్నాను. అలాగే మన ఆఫీసులో ప్రతి ఒక్కరిని తీర్చి దిద్దారు. అటువంటి మీరే మమ్మల్ని చెడుదారిలోని త్రోసివెళ్ళతారా?...అన్నాడు.

అందరు ఏక కంఠంతో "మమ్మల్ని వదలి వెళ్ళకండి సార్" అని అంటూవుంటే భుజంగరావు ఏమి మాట్లాడ లేకపోయాడు.

శేఖర్ కన్నీళ్ళు తుడిచి "అలాగే శేఖర్! మిమ్మల్ని వదలివెళ్ళను మీతోవుంటాను కాని నేను రెండు నెల సెలవు తీసుకొని వెళ్ళితర్వాత మీతో బాటు వుంటాను" అని అంటూవుంటే అందరి ముఖంలోను సంతోష రేఖలు చిగురించినవి బాస్ కూడ సంతోషంతో చప్పట్లుతో పొంగిపోయాడు.

"కాని మరొక్క విషయం డియర్ ఫ్రెండ్స్ అండ్ డైరక్టర్స్! మంచివాడు చురుకైనవాడు బుద్ధిమంతుడైన శేఖర్ మన ఆఫీసు మేనేజరుగా వుంటారు నానిర్ణయానికి

తిరుగులేదు ఎందుకంటే యిలాంటివారే దేశపురోభివృద్ధికి ఎంతో పాటు పడగలరు" అని అంటూవుంటే, మరల మేనేజరు వారికి లేకుండా వెళ్ళిపోతారో అని బాధగా అందరు చూశారు.

ఇంతలో బాస్ అందుకొని "డియర్ ఫ్రెండ్స్! మన భుజంగరావు గారు సలహా ప్రకారం శేఖర్ గారిని మేనేజరుగా నియమిస్తున్నాను. మరియు మీజీవితాన్ని యీ ఆఫీసును అందరిని తీర్చి దిద్దిన భుజంగరావుగారిని మా బ్రాంచీలకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా నియమిస్తున్నాను" అని అంటూవుండగా కరతాళ ధ్వనులతో గదియంత నిండిపోయింది.

ఆరోజు సాయంకాలం బాస్ ఆఫీసులోనే భుజగం రావుకు శేఖర్ ఆఫీసుస్టాఫ్‌కు టీపార్టీ ఏర్పాటు చేశేడు డైరక్టర్లు కూడా అందులో పాల్గొన్నారు.

ఆరోజు సాయంకాలమే శేఖర్ మేనేజరు సీటులో కూర్చొని కొంతసేపు తన బాధ్యతలు నిర్వహించాడు. భుజగంరావు కూడా అడ్మినిస్టేటివ్ ఆఫీసరుగా పదవి తీసుకొని రెండునెలలు సెలవు వ్రాసి బాస్ దగ్గర యిచ్చి అనుమతిపొంది యింటికి బయలుదేరాడు.

అందరు భుజగంరావును చూచి భాధపడసాగారు భుజంగరావంతటి పరిపాలన ధక్షుడు మంచివాడు కష్టజీవి వెళ్ళుతూవుంటే శేఖర్‌కు ఏదో జీవితంలో పోగొట్టుకొన్న వాడిలాగ బాధపడుతూ ఆతనికి తెలియకుండానే జలజలమని కన్నీళ్ళు రాసాగింది. శేఖర్ కన్నీళ్ళు తుడుచుకుంటూ భుజంగరావును కౌగళించుకొని "సార్! మీరు లేనిదే యీ ఆఫీసు ఆఫీసులాగ కనిపించదు ఏదో పోగొట్టుకొన్న విధంగా వుంటుంది దైవంలేని గుడిలాగ వుంటుంది" అని అటుపైన చెప్పలేక పోయాడు దుఃఖం వలన మాటలురాలేక పోయింది.

భుజంగరావు శేఖర్ కన్నీళ్ళు తుడుస్తూ "ఛ ఏమిటిది చిన్న పిల్లాడిలాగ! ఎందుకు బాధపడతావు ప్రతిమానవుని హృదయంలో ఏదో ఒక శక్తి దాగివుంటుంది దానిని సమయం వచ్చినపుడు వుపయోగించుకోవడం ఎంతో మంచిది. నీలో ఆ శక్తి ఆశలు ఆసలు నాలాగేవుండ బట్టి మేనేజరుగా వచ్చావు ఇదిగో మావూరి అడ్రసు" అని యిస్తూ "నీకేమైన సందేహాలు వుంటే నాకు లెటరు వ్రాయి తప్పక జవాబు వ్రాస్తాను" అని అందరి దగ్గర కరచాలనం చేసి-

డిస్పాచ్ క్లర్కు రవిని చూచి "రవి! మీరు శేఖర్ లాగ వృద్ధిలోనికి రావలసిన వారు శేఖర్‌కు అండదండగా వుంటూ హెల్పుచేస్తూ వుండండి" అని కరచాలనం చేశాడు.

ఆఫీసుస్టాఫ్ అందరి దగ్గర వీడ్కోలు తీసుకొని కారులో కూర్చొని భుజంగరావు వెళ్ళిపోయాడు. ఆకారు కనుమరుగు అయ్యేంతవరకు శేఖర్, రవి, ఆఫీసుస్టాఫ్ చూస్తూ వుండిపోయారు,

(సంపూర్ణం)

★

స్వెఫ్ ఎ టర్ ప్రైజెస్ వారి 'నామాల తాతయ్య'లో రంగనాథ్, జయ

★

